# కర్నూలు | నంద్యాల వార్త

25 ఏప్రిల్, 2025 శుక్రవారం పేజీలు 4


# జొన్నల కొనుగోలు కేంద్రం రైతులకు.. ఎంతో మేలు



**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
జొన్నల కొనుగోలు కేంద్రం రైతులకు ఎంతో మేలని ఈకేంద్రం ద్వారా రైతులు ఇబ్బందులు పడకుండా చూసుకోవాల్సి న బాధ్యత అధికారులపై ఉందన ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ తెలిపారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణంలోని మారె ్కట్‌యార్డులో నూతన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జొన్నల కొనుగోలు కేంద్రం పెట్టడం ముఖ్యం కాదని రైతులకు త్వరగా డబ్బులు వచ్చేలా చూసుకోవాలన్నారు. రైతులు టెస్టింగ్‌ల కోసం చాల దూరం వెళ్లాల్సి న అవసరం లేకుండా ఆళ్లగడ్డలోనే టెస్టింగ్‌లు చేపించేలాగ చూసుకుంటానన్నారు. సిఎంఆర్ మిల్స్ తిరుపతిలోనే ఉందని రైతుల కోసం సిఎం చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ఆళ్లగడ్డలో సిఎంఆర్‌మిల్స్ పెట్టిస్తానని ఆమె భరోసా ఇచ్చారు.

## డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ..
# వీసీగా డాక్టర్ చంద్రశేఖర్

- కర్నూలుకు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్
- రాయలసీమ వాసుల హర్షం
- రాష్ట్రంలో వైద్యరంగ అభివృద్ధి అంటున్న వైద్యులు



**కర్నూలు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :**
డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా కర్నూలుకు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ పులాల చంద్రశేఖర్ ను నియమించారు. ఆ మేరకు గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆయన ఈరోజు నుంచి మూడు సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. గత కొంతకాలంగా ఖాళీగా ఉన్న హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పదవిని ఇన్చార్జిలతో నడిపారు. కాగా సదరు వైస్ ఛాన్సలర్ పదవి విషయంలో రాష్ట్రంలోని ప్రముఖుల పేర్లు పరిశీలనలోకి వచ్చాయి. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఆసక్తితో డాక్టర్ చంద్రశేఖర్ కు వైస్ ఛాన్సలర్ గా అవకాశం ఇచ్చినట్లు సమాచారం. రాయలసీమకు చెందిన ఆయనకు వైస్ ఛాన్సలర్ పదవి ఇవ్వడంతో రాయలసీమలోని పలువురు నాయకులు, వైద్యులు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. రాయలసీమలోని పలు జిల్లాల్లో వైద్య సేవలు అందించిన ఆయన.. గత ప్రభుత్వ హయాంలో అన్ని అర్హతలు ఉన్నప్పటికీ అణచివేతకు గురయ్యారు. దీంతో ప్రస్తుత ప్రభుత్వం ఆయనకు న్యాయం చేసిందనే చర్చ జరుగుతోంది. ఆయన సేవలను గుర్తించి ఆయనకు వైస్ ఛాన్సలర్ పదవి ఇవ్వడం పట్ల డాక్టర్ చంద్రశేఖర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ధన్యవాదాలు తెలిపారు.

డాక్టర్ పులాల చంద్రశేఖర్ 1960లో జన్మించారు. 1987లో చిత్తూరు జిల్లా రంగరాజపురంలో వైద్యునిగా ప్రస్థానం ప్రారంభించారు. తర్వాత అసిస్టెంట్ ప్రొఫెసర్ గా తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీలో ఏడు సంవత్సరాలు పనిచేశారు. అటు తరువాత కర్నూలు మెడికల్ కళాశాలలో వివిధ హోదాలలో పనిచేశారు. కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గాను, కర్నూలు జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ గాను, అడిషనల్ డిఎంఈ గాను పనిచేసి 2023లో పదవీ విరమణ చేశారు. అనంతరం రీ అపాయింట్మెంట్ మేరకు కర్నూలు జనరల్ ఆస్పత్రికి కార్డియాలజీ విభాగం హెచ్ ఓ డి గా పనిచేస్తున్నారు.

# ప్రత్యేక బృందం.. మూకుమ్మడి దాడులు

- రైతు బజారులు, పెట్రోల్ బంకులు, డయాగ్నస్టిక్‌సెంటర్లపై మూకుమ్మడి దాడులు
- కర్నూలు టౌన్‌లో సుడిగాలి తనిఖీలు నిర్వహించిన అధికారులు

**జిల్లా వినియోగదారుల హక్కుల పరిరక్షణలో భాగంగా జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సమావేశంలో జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు వివిధశాఖల అధికారులతో ప్రత్యేక బృందం జిల్లాలోని రైతు బజార్, పెట్రోల్ బంకు, రైతు భరోసా కేంద్రాలు ఎంఎల్ఎస్ పాయింట్, మెడికల్ డయాగ్నస్టిక్ సెంటర్స్, సినిమాహాల్స్, ఇతర సంబంధిత సేవలను అధికారులు తనిఖీలు నిర్వహించారు.**



**కల్లూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
వెంకటరమణ కాలనీ నందు ఫుడ్ సేఫ్టీ అదికారులు రాఘవయ్య అనే పండ్ల వ్యాపారి పాడయిపోయిన పండ్లు అమ్ముతున్నందుకు అతని నుండి పండ్లు సీజ్‌చేసి పారబోశారు. అంతేకాక రసాయనాలతో పండించిన పండ్లు సహజంగా పండించిన పండ్లు ఏవిధంగా ఉంటాయి అనేది ప్రజలకు అవగాహన కల్పించారు. మున్సిపల్ హెల్త్ అఫీసర్లు రాఘవయ్య షాప్‌లో పా ్లస్టిక్‌కవర్లు ఉన్నందున వాటిని సీజ్‌చేసి స్వాధీనం చేసుకొని రూ.5 వేలు జరిమాన విధించారు. అలాగే లీగల్‌మెట్రాలజి వారు పుష్పలత అనే వ్యాపారి దగ్గర తూకాల్లో ఎక్కువ తక్కువ తూకాలు గమనించి వెయింగ్ మిషన్ సీజ్ చేశారు. రైతుబజార్ ఏస్టేట్ అధికారినికి నిర్వహణకు సంబంధించి తగు సూచలనలు ఇచ్చిన పౌరసరఫరాల అధికారి. వాణిజ్య పన్నుల శాఖ వారు వెల్దుర్తి మండలంలోని సాయి శ్రీనివాస కమర్షియల్ ఏజెన్సీ నందు రికార్డులు సరిగా లేనందువల్ల సంబంధిత ఏజెంట్ నారాయణకు రూ.25 వేలు జరిమాన విధించారు. లీగల్ మెట్రాలజి వారు కాటమిషన్‌కు సరైన స్టాంపింగ్ లైసెన్స్ లేనందున రెండు యంత్రాలను సీజ్ చేశారు. ఫుడ్‌సేఫ్టి అధికారులు చిరుధాన్యాలకు లైసెన్స్‌లు తీసుకోనందున ఏజెంట్‌కు నోటీసులు జారీచేశారు. కర్నూలులో ఫుడ్ సేఫ్టీ అధికారులు రాజ్ థియోటర్ ఎదురుగా ఉన్న షాపులో శీతలపానియాలు తినుబండారాలు గడువుముగిసినా అమ్ముతున్నందున వాటిని పారబోశారు. మెడికల్ అండ్ హెల్త్ వారు కర్నూలు టౌన్‌లో లూసిడ్ మెడికల్ డయాగ్నోస్టిక్ సెంటర్ నందు వచ్చిన రోగులకు సరైన సదుపాయాలు కల్పించాల్సి ందిగా అదేశాలు జారీచేశారు. ఆ డయాగ ్నస్టిక్ సెంటర్ శానిటేషన్ సర్టిఫికేట్ చూప నందున వచ్చిన రోగులకు ప్లాస్టిక్ గ్లాసుల్లో మంచినీరు కల్పిస్తునందుకు రూ.10 వేల జరిమాన విధించారు. అంతేకాకుండా రాబోయే రోజులో ్ల జిల్లాలో ఇతర ప్రాంతాల్లో కూడ దాడులు చేసి వినియోగదారుల హక్కులు పరిరక్షింపబడునని అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో జిల్లా పౌరసరఫరాలు, ఫుడ్‌సేఫ్టీ, లీగల్ మెట్రాలజి, జిల్లా హ్యూమునైజేషన్ మున్సిపల్ అండ్ హెల్త్, కమర్షి యల్ ట్యాక్స్, అసిస్టెంట్ డైరెక్టర్ మార్కెటింగ్, వ్యవసాయ శాఖ, ఎలక్ట్రి కల్ డిప్యూటి తహశీల్దార్ వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.





## వాక్ఫ్ బిల్లుకు
# వ్యతిరేకంగా నిరసన..!

**ఆదోని ఏప్రిల్ 24 ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వాక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఆదోనిలో భారీ ర్యాలీ చేపట్టారు. ఆయా పార్టీలు జేఏసీ గా ఎర్పడి డోల్చ పైహిల్వాన్ మైదానం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీల నాయకులు మాట్లాడుతూ బిల్లును దురుద్దేశంతో తెచ్చారని, వాక్ఫ్ భూములను దోచుకోనేందుకే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ట్రిపుల్ తలాక్, 370 ఆర్టికల్ రద్దు, సీసీఏలను ఇప్పుడు వాక్ఫ్ బోర్డ్ బిల్లు చట్ట సవరణ చేసిందని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిన రాష్ట్రంలోని చంద్ర బాబు నాయుడు, పవన్ కల్యాణ్, బీహార్ సీఎం నితీష్ కుమార్ రాబోవు రోజుల్లో మూల్యం చెల్లించు కోక తప్పదని హెచ్చరించారు.




# రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టండి : జాయింటు కలెక్టర్ సి.విష్ణుచరణ్

**నంద్యాల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త ప్రతినిధి**
రహదారి ప్రమాదల నివారణకోసం సత్వర చర్యలు తీసుకోవాలని జాయింటు కలెక్టరు విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాలులో జాయింటు కలెక్టరు అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రత సమన్వయకమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల ఎఎస్పి మందజవాలిఆల్ఫోన్స్, ఆర్అండ్‌బి ఎస్ఇ శ్రీధర్‌రెడ్డి, ఆత్మకూరు డిఎస్‌పి రామాంజనేయులు, ఆళ్లగడ్డ డిఎస్‌పి ప్రమోద్, నంద్యాల మున్సిపల్ కమీషనరు నిరంజన్‌రెడ్డి, ఎన్‌హెచ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విష్ణుచరణ్ మాట్లాడుతూ గత జిల్లా రహదారి భద్రతా సమావేశంలోనే నంద్యాల జిల్లా నేషనల్ హైవే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింటులో బోర్డులు ఏర్పాటుచేయాలని సూచించినప్పటికి పూర్తిచేయలేదన్నారు. ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని నంద్యాల మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. జాతీయరహదారి 40 చాబోలు సమీపంలో బారికేడ్లు ఏర్పాటుచేయాలని సూచించారు. శాంతిరాం ఆసుపత్రి వద్ద అలూ ్యమినియం బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. అహోబిలం బైపాస్ రోడ్డు వద్ద ప్రమాదాల చోటు చేసుకోకుండ సి-కర్వ్ బ్లాక్స్ ఏర్పాటుచేయాలన్నారు. చిన్నకందుకూరు రోడ్డు వద్ద సర్వీసు రోడు ్డలో వెళ్లకుండ అపోజిట్ దారిలో వెళ్తున్నందున ప్రమాదాలు జరిగే అవకాశముందని జెసి తెలియజేశారు. నంద్యాల పట్టణంలోనికి హెవీలోడ్ వాహనాలు ఏసమయంలో రావాలి అనే బోర్డులు ఏర్పాటుచేయాలని, అదేప్రాంతంలో తర్తూరు, నాగలూటీ ప్రాంతంలో అప్రోచ్‌రోడ్డుకు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటుచేయాలని పోలీసులు కోరారు.



## ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ.. కొవ్వొత్తుల ర్యాలీ..!

**: ఉగ్రవాదుల దాడిలో 26 మంది మృతి చెందిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ ర్యాలీ..**




**ఆత్మకూరు ఏప్రిల్ 24 ప్రభాతవార్త :**
పట్టణంలోని గురువారం హిందూ సంఘాల నాయకులు బిజెపి పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పాకిస్థాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలతో పట్టణ వీధులు మారుమోగి పోయింది కర్నూలు గుంటూరు జాతీయ రహదారి గౌడ్ సెంటర్లో పెద్ద ఎత్తున మానవహారం నిర్వహించి మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేస్తూ నివాళులు ఆర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ... పహల్గావ్ ప్రాంతంలో ఉగ్రవాదులు దాడులు హేయమైన చర్యలని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉగ్రమూకల చర్యలు అనాగరికమని తెలిపారు. ఉగ్రవాదం, మతోన్మాదం దేశానికి ఎంతో ప్రమాధకరమని పేర్కొన్నారు. మృ తులకు ఆత్మశాంతి కలగాలని, కుటుంబాలకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఇటువంటి చర్యలు పునరావృతం కారాదని కోరారు. బాధ్యత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు హిందూ సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు నిరాహార దీక్షలు చేపట్టేందుకు సిద్ధమవుతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీ చేశారు ఉగ్రవాది దాడిని అంతం చేసే విధంగా పోరాటాన్ని కొనసాగించే రాష్ట్ర ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆవుల రెడ్డి శ్రీధర్ గుప్తా ప్రముఖ న్యాయవాది బిజెపి సీనియర్ నాయకులు సుదర్శన్ శేగు కిరణ్ కుమార్,ఆర్ సతీష్ బాబు, వాసుదేవ రెడ్డి హిందూ ధార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు



## వేసవి సెలవులు ప్రారంభం

**కొత్తపల్లె, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
కొత్తపలె ్ల మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు ముగిశాయి. దీంతో వేసవి సెలవుల ప్రారంభం అయ్యాయని ఎంఈఓ-2 ఇనాయతుల్లా గురువారం తెలిపారు. వేసవి సెలవులు ఈనెల 24వ తేది నుండి జూన్ 11వ తేది వరకు ఉంటాయని తెలిపారు. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం అవుతాయని తెలిపారు. విద్యార్థులు వేసవి సెలవుల్లో బయట తిరగడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల వారి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా వ్యవహారించాలని వెల్లడించారు.

# టూరిజం హాబ్‌గా మరో స్మృతివనానికి.. ప్రణాళికలు..!

- : బుడ్డా వెంగళరెడ్డి, నందమూరి తారకరామారావు పేర్లపై స్మృతివనం
- : దాదాపు రూ.40 నుంచి రూ.50కోట్లకు అంచనాలు వేసినట్లు సమాచారం
- : శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధి దిశగా టూరిజం హాబ్
- : పర్యటక రంగంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ముందుకు
- : 20ఎకరాల విస్తీర్ణంలో స్మృతివనం ఏర్పాటు చేసేందుకు కసరత్తు
- : శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చొరవతో అభివృద్ధి









**ఆత్మకూరు,ఏప్రిల్24, ప్రభాతవార్త:**
చుట్టు నల్లమల అడవులు పచ్చని ప్రకృతి వడిలో అరుదైన జంతుజాలం పక్షుల కిలకిల రాగాలు ఎన్నో వృక్ష సంపదతో పాటు అభివృద్ధి సంక్షేమం అంటూ రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నల్లమలలోని శ్రీశైలం నియోజకవర్గం పరిధిలో ఎంతో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలు దేశంలోనే శైవక్షేత్రమైన శ్రీశైలం పుణ్యక్షేత్రంతో పాటు పరమశివుడు పేరు చెప్పే మహానందీశ్వరుడు పుణ్యక్షేత్రంలో నల్లమలలో శ్రీశైలం నుంచి మహానంది వరకు టూరిజం హాబ్‌గా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. మరోవైపు పర్యటక కారిడార్ ఏర్పాటు చేసే విదంగా మరో ప్రణాళికలను సిద్ధం చేశారు. ఇందులో భాగంగానే ఎన్‌డిఏ ప్రభుత్వం కర్నూలు - గుంటూరు నేషనల్ హైవే జాతీయ రహదారి పక్కనే 20 ఎకరాల విస్తీర్ణంలో మరో స్మృతి వనంకు నిర్మించేందుకు ప్రణాళికలు రూపుద్దికుంటున్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చేస్తున్న నియోజకవర్గ అభివృద్ధి, టూరిజం పర్యటక రంగంపై ప్రత్యేక కథనం.. ఒకప్పుడు నల్లమల పేరుచెబుతేనే అభివృద్ధి నోచుకోలేదని చెప్పేవారు ప్రస్తుతం నియోజకవర్గంలో శ్రీశైలం అని నామకరణం చేసిన తర్వాత నియోజకవర్గానికి మరో అభివృద్ధి కొనసాగుతుందని చెప్పవచ్చు. తిరుమల తిరుపతి తరహాలో శ్రీశైలం పుణ్యక్షేత్రం అభివృద్ధి చేసేందుకు గత టిడిపి ప్రభుత్వంలో కోట్లాది రూపాయాల నిధులను కేటాయించి రింగురోడ్డు, శ్రీశైల పుణ్యక్షేత్రం అభివృద్ధికి బాటలు వేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరో స్మృతివనం ఏర్పాటు చేసేందుకు నిధులతో పాటు ప్రణాళికలు స్దిదం చేస్తున్నారు. ఈ స్మృతి వనం పేరు స్వర్గీయ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల కార్మికశాఖ మాజీ మంత్రి శ్రీశైలం నియోజకవర్గం బుడ్డా వెంగళరెడ్డి పేరులతో స్మృతివనం ఏర్పాటు చేయనున్నారు. ఇటూ వైపు నంద్యాల కర్నూలు శ్రీశైలం వెళ్లే పుణ్యక్షేత్రాలకు జాతీయ రహదారి పక్కన పర్యటక రంగంగా 20 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేయాలనే లక్ష ్యంతో ఎన్‌డిఏ ప్రభుత్వం ముందుకు వెళ్లనుండి ఈ నేపధ్యంలో బుడ్డా వెంగళరెడ్డి సిద్దాపురం ఎత్తిపోతాల పథకం ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.

**బ్రిటిష్‌కాలం నుంచి ఈ చెరువుకు రెండు ఉమ్మడి జిల్లాలో ప్రత్యేకత...** 2018 సంవత్సరంలో వెలుగోడు బ్యాలెన్సి ంగ్ రిజర్వాయార్ నుంచి బుడ్డా వెంగళరెడ్డి ఎత్తిపోతాల పథకం నామకరణ చేసి గత టిడిపి ప్రభుత్వంలో జాతికి అంఖితం చేశారు. సిద్దాపురం చెరువు పేరును బుడ్డా వెంగళరెడ్డి ఎత్తిపోతాల పథకంగా రూపోందించారు. బ్రిటిష్ కాలంలో ఈ చెరువును స్టూవర్టుపురం గజ దొంగలకు ఏర్పాటు చేసేందుకు పేరుగాంచింది. సిద్దాపురం ఎత్తిపోతాల పథకానికి శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చొరవతో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఆ పనులను పూర్తి చేసి అందరికి రైతుల శ్రేయోస్సు కోసం పాటుపడి దాదాపు 23వేల ఎకరాలకు సాగునీరు అందించే దిశగా ఈ చెరువును ప్రారంభించారు.

ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్రీశైలం నియోజకవర్గంలోని బుడ్డా వెంగళరెడ్డి ఎత్తిపోతాల పథకం సిద్దాపురం చెరువు దగ్గర మరో స్మృతి వనం.. వైసిపి ఐదేళ్ల పరిపాలనలో సిద్దాపురం చెరువు కట్టపై ఉన్న ముళ్ళపొదలు మట్టి కట్టకు కోతకు గురైన పట్టించుకునే నాదుడే కరవైయ్యాడు. రైతుల శ్రేయోస్సుకు పాటుపడుతూ శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అభివృద్ధి పథకంలో నడిపిస్తున్న నేపధ్యంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సొంత నిధులతో ప్రభుత్వ నిధులతో బుడ్డా వెంగళరెడ్డి ఎత్తిపోతాల పథకం చెరువుపై మట్టికట్ట జంగిల్ క్లియరెన్సు, ముళ్లపొదలు తొలగించి కట్టను భద్రంగా భ ద్ర పరిచి ఆ ప్రాంతంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు, శ్రీశైలం నియోజకవర్గం కార్మిక శాఖ మంత్రి స్వర్గీయ బుడ్డా వెంగళరెడ్డి పేరులపైన స్మృతి వనం ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ద ం చేస్తున్నట్లు సమాచారం

## దొంగలు.. హాల్..చల్



**నందికొట్కూరు,ఏప్రిల్ 24,ప్రభాతవార్త:**
పట్టణంలోని పలుకాలనీలలో బుధవారం రాత్రి దొంగలు పడి హాల్‌చల్ చేశారు. కాలేజీరోడ్డు, సుబ్బారావుపేట, అల్లూరు రోడ్డులో, అంగన్వాడీ కేంద్రంలో దొంగలు ఇళ్ళ తాళాలు పగులగొట్టి దొంగ తనాలకు పాల్పడడ్డారు. ఈ విషయంపై భాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. ఒకే సారి ఇన్ని ఇళ్ళలలో దొంగలు పడడంతో భయాంధోళనకు గురి అయ్యారు..

## వైభవంగా శ్రీ తిమ్మగురుడు స్వామి రథోత్సవ వేడుకలు



**గూడూరు,ఏప్రిల్ 24, ప్రభాతవార్త :**
గూడూరు పట్టణంలో వెలసిన శ్రీ తిమ్మగురుడు స్వామి రథోత్సవ వేడుకలు గురువారం సాయంత్రం వైభవంగా సాగాయి. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ఆలయ దేవాదాయ శాఖ అధికారులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నహాలు చేశారు. ఈ వేడుకలను తిలకించేందుకు ఆయా గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలొచ్చి స్వామిని దర్శించుకొని రథోత్సవ వేడుకలను కన్నులార్లా వీక్షించారు. రథోత్సవ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించేందుకు గూడూరు పోలీసులు గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. స్వామి జాతర ఉత్సవాలను పురస్కరించుకొని స్థానికుల సహకారాలతో క్రీడలను నిర్వహించడమే గాక ఇక్కడి వచ్చే భక్తులకు తాగు నీటిని అందించేందుకు చలి వేంద్రాలను ఏర్పాటు చేశారు.

# పదిలో మెరిసిన ఎఫ్ఆర్ హైస్కూల్ విద్యార్థులకు అభినందన..

**- చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్**
**- కరస్పాండెంట్ రఘునాథ్, ప్రధానోపాధ్యాయులు ఉచ్చీరప్ప**



**దేవనకొండ, ఏప్రిల్24, ప్రభాతవార్త;** పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఎఫ్ఆర్ హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కర స్పాండెంట్ రఘునాథ్, ప్రధానోపాధ్యాయులు ఉచ్చీరప్ప తెలిపారు. గురువారంనాడు ఎఫ్ఆర్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థుల కన్నా మెరుగైన ఫలితం సాధించిన విద్యార్థిని బండారి అఖీల 556 మార్కులు సాధించిందన్నారు. విద్యార్థి ని వారు అభినందించారు. అలాగే విజయ్‌కుమార్ 516 మార్కులు, నిజాముద్దీన్ 513 మార్కులు, తరుణ్ 506 మార్కులు, చరణ్ 501 మార్కులు సాధించారని చెప్పారు. ఈ పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించిన విద్యార్థులందరినీ అభినందించారు. విద్యార్థుల మంచి భవిష్యత్‌కు పదో తరగతి పరీక్ష పునాది వంటిదన్నారు. ఆ తర్వాత చదివే ఇంటర్మీడియెట్‌లో మంచి కోర్సులు తీసుకుని విద్యార్థులు తమ బంగారు భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలన్నారు. విద్యార్థులు సాధారణ విద్య కన్నా సాంకేతిక విద్య వైపు దృష్టి సారించాలన్నారు. అప్పుడే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఏర్పడుతుందన్నారు. భవిష్యత్‌కు మంచి భరోసా లభిస్తుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నత శిఖరలను అధిరోహించాలని వారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రావణి, లక్ష్మీదేవి, స్రవంతి, రంగస్వామి, ఎస్ఎండీ బాషా, షబానా, గోపాల్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మిడుతూరులో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు...



**మిడుతూరు ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** మిడుతూరు మండలంలోని గ్రామపంచాయతీ కార్యాల యాలలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్స వ వేడుకలను నిర్వహించారు. ముందుగా మండల అభివృద్ధి కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు దేశానికి చేసిన సేవలు గురించి కొనియాడారు . జాతీయ గ్రామీణ పంచాయతీరాజ్ వ్యవస్థ అంటే గ్రామీణ స్థాయిలో అభివృద్ధి ఆరంభానికి తొలిమెట్టు లాంటిదని అధికారులు అన్నారు. ఈ సందర్భంగా అధికారులను, ఎంపిటీసీ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దశరథ రామయ్య, ఇ ఓ ఆర్ డి సంజన, మండల ఉపాధ్యక్షుడు తుపాకుల నబి రసూల్, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జిల్లాలో చిప్పగిరి గ్రామపంచాయతీ మూడవ స్థానం




**చిప్పగిరి, ఏప్రిల్, 24, ప్రభాతవార్త**

రాష్ట్రస్థాయి పంచాయతీరాజ్ దినోత్స వం లో భాగంగా జిల్లాకు పది మంది సర్పంచులను ఎంపిక చేయగా ఆలూరు నియోజకవర్గం లో చిప్పగిరి సెలెక్ట్ కావడం ఆశించదగ్గ విషయమని అధికారులు గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. గురువారం కర్నూల్ లో జరిగిన రాష్ట్రస్థాయి పంచాయతీరాజ్ దినోత్స వం సందర్భంగా చిప్పగిరి సర్పంచ్ హాజరై ప్రసంచలు అందుకున్నారు. కలెక్టర్ మండల స్థాయి డెవలప్మెంట్ అధికారిని, గ్రామస్థాయి అధికారిని, చిప్పగిరి గ్రామ సర్పంచ్ ను. ప్రశంసించినట్లు గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు విలేకరులకు తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించుటకు తాను చేసిన కృషిని గుర్తించి జిల్లాలో మూడవ స్థానం నియోజకవర్గంలో మొదటి స్థానంలో చిప్పగిరి పంచాయతీ నిలిచినట్లు పేర్కొన్నారు. ముమ్ముందుకు అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే అభివృద్ధి చేస్తానన్నారు.

## విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దుచేయాలి



**కర్నూలు విద్య, ఏప్రిల్ 24, ప్రభాతవార్తః** పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలు అమ్ముతూ విద్యను వ్యాపారం చేసు న్న కార్పొరేట్ విద్యా సంస్థల గుర్తింపును రద్దుచేసి, ఫీజుల నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య కర్నూలు జిల్లా సమితి అధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, నగర అధ్యక్ష కార్యదర్శులు అభి, ఆశోక్‌లు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జిఒ ఎంఎస్ నం.24 విద్యాహక్కు చట్టం ఆర్టీఈ కింద ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత విద్యను ప్రవేశపెట్టింది. కానీ ప్రస్తుతం కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు గతప్రభుత్వంలో మా పాఠశాలలకు ప్రభుత్వం విద్యార్థుల ఫీజులను విడుదల చేయలేదని మేం కోర్టులో కేసు వేశాము కనుక గత రెండు సంవత్సరాల ఫీజులను కూడ ఇప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులు కట్టాలని కోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్న రెండు సంవత్సరాల ఫీజులు కట్టకపోతే మీ పిల్లకు టీసీలు ఇచ్చిపంపుతామని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఆ పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న ఫీజులను విడుదల అయ్యేలా చూడాలని వారు డిమాండ్ చేశారు.

## నాటుసారా తయారీపై ఉక్కుపాదం మోపుతాం

**- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ - 170 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం...**
**- 7 లీటర్ల నాటుసారా స్వాధీనం..**



**ఆదోనిలీగల్, ఏప్రిల్24, ప్రభాతవార్త;** నాటుసారా తయారీపై ఉక్కుపాదం మోపుతామని, నాటుసారా తయారు చేస్తే జైలుకు తరలిస్తామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ అన్నారు. నవోదయం 2.0లో భాగంగా గురువారం మండలంలోని గువ్వమ్మ సందు కొండల్లో నాటుసారా స్థావరంపై దాడులు చేసి 170 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి, 7 లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ తెలిపారు. ఈ దాడుల్లో ఆదోని పట్టణంలోని వాల్మీకినగర్‌కు చెందిన బోయ ప్రతాప్‌ను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను వ్యతిరేకించి నాటుసారా తయారు చేసినా, అమ్మినా, సరఫరా చేసినా, నాటుసారా తయారీదారులకు బెల్లాన్ని అధిక మొత్తంలో విక్రయించినా కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

**కోవెలకుంట్ల,ఏప్రిల్ 24,ప్రభాతవార్త**



జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు కోవెలకుంట్ల మండల పరిషత్ కార్యాలయం ఘనంగా నిర్వహించారు ఈసందర్భముగా ఈఒఆర్డి ప్రకావ్‌నాయుడు ఎఈ చెంచయ్యసీనియర్ సహాయకు రామ సుబ్బయ్య, కలుగొట్ల పంచాయితీ సెక్రటరీ సురేంద్రనాదరెడ్డి, చిన్నకొప్పెర్ల సెక్రటరీ మల్లేశ్వరి గుంజలపాడు సెక్రటరీ జ్యోతిలకు యంపిడిఓ వరప్రసాదు శాలువ కప్పి సన్మానించారు. ఈసందర్భముగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు పంచాయితీ రాజ్ వ్యవస్థలో ఎన్నో మేలు చేకూరుతున్నాయని చెప్పారు. పంచాయితీ రాజ్ వ్యవస్థ గ్రామాలకు పట్టుకొమ్మలాంటిదని ఎఈ చెంచయ్య, ఈఓర్డి ప్రకావ్‌నాయకుడు చెప్పారు.ఈకార్యక్రమంలో అన్నిగ్రామాల సెక్రటరీలు సిబ్బంది పాల్గొన్నారు.

## సంగమేశ్వర క్షేత్రంలో భజన కార్యక్రమం

**కొత్తపల్లె, ఏప్రిల్ 24, ప్రభాతవార్తః**



కృష్ణాతీరంలో సప్తనది సంగమ ప్రాంతంలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన ప్రాచీన సంగమేశ్వరాలయంలో చైత్ర బహుళ ఏకాదశి గురువారం వరుధిని ఏకాదశి సందర్భంగా భజన కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు భజన బృందం ఆలయ ప్రాంగణంలో భజన చేపట్టారు. ముందుగా వినాయకుడికి శ్లోకంతో భజన కార్యక్రమం చేపట్టారు. శివపార్వతుల భక్తి గీతాలు ఆలపించారు. దీంతో ఆలయంలో శివనామస్మరణ అలుముకుంది. కార్యక్రమంలో భజన బృందం సభ్యులు రాజేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకట శేషాద్రి**
**- సబ్ జైలును తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి**



**ఆదోనిలీగల్, ఏప్రిల్24, ప్రభాతవార్త;** ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకట శేషాద్రి అన్నారు. ఆదోని పట్టణంలోని ప్రత్యేక కారాగారాన్ని గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకట శేషాద్రి తనిఖీ చేశారు. సబ్ జైలులోని ఖైదీల వివరాలను, వారికి అందుతున్న సేవలను జైలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకట శేషాద్రి మాట్లాడుతూ ఖైదీలకు ఉచిత న్యాయసేవల గురించి వివరించారు. ఖైదీలతో మాట్లాడడానికి వచ్చే వారికి మాట్లాడే సదుపాయాన్ని పరిశీలించారు. అనంతరం ఖైదీల హాజరు పట్టికను పరిశీలించి, ఖైదీలకు ఏదైనా సమస్య వస్తే సంబంధిత మండల న్యాయసేవాధికార సంస్థ వారిని సంప్రదించాలని సూచించారు. వంట గదులు, జైలు గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ, న్యాయవాది ఆనంద్, ఎల్ఎస్‌యూసీ మెంబర్ నవీన్‌రెడ్డి, ప్రత్యేక కారాగార సూపరింటెండెంట్ డా.విష్ణు, జైలు అధికారులు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా వర్ధంతి వేడుకలు



**కోవెలకుంట్ల,ఏప్రిల్ 24,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణంలోని పుట్టపర్తి సాయిబాబా వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భముగా సేవాసమితి శివారెడ్డి కాలనీలోనిత్య సాయిమందిరములో సాయిబాబా విగ్రహానికి పూలమాల వేసి పూజలు చేశారు. అనంతరము భక్తుఉలు భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతర ం అర్టిసి బస్టాండులో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో రంగారెడ్డి శివరామిరెడ్డి ఎగ్గోని శ్రీనివాసరెడ్డి సుహాసిని రామశంఖరరెడ్డి నాగేశ్వరరెడ్డి జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని ఆర్టీసీ బస్టాండులలో చలివేంద్రాలను ఏర్పాటు చేశాం

**- డిపో మేనేజర్ మహమ్మద్‌రఫిక్**



**ఆదోనిలీగల్, ఏప్రిల్24, ప్రభాతవార్త;** ఆదోని ఆర్టీసీ డిపో పరిధిలోని అన్ని ఆర్టీసీ బస్టాండులలో కూడా వేసవిరీత్యా ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రాలను ఏర్పాటు చేశామని డిపో మేనేజర్ ఎం.డి.మహమ్మద్‌రఫిక్ తెలిపారు. గురువారం ఆయన డిపోలోని కార్యాలయంలో ప్రభాతవార్తతో మాట్లాడారు. ఆదోని డిపో పరిధిలోని ఆదోని, ఆలూరు, పత్తికొండ, కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు బస్టాండులలో ఆర్టీసీ ప్రయాణికుల దాహార్తి నిమిత్తం చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆర్టీసీ బస్టాండుల బస్టాండులలో బస్సుల కోసం ప్రయాణికులు వేచి చూడకుండా సకాలంలో ఆయా ప్రాంతాలు, గ్రామాలకు బస్సులు బయలుదేరేలా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తాగునీరు ప్రజలకు చాలా అవసరమన్నారు.

## మండల టాపర్‌గా నిలిచిన ఎస్ అజ్మల్ బాషకు అభినందనలు



**కర్నూలు విద్య, ఏప్రిల్ 24, ప్రభాతవార్తః** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కస్తూరి నగర్) షరీఫ్ నగర్‌లో పదవతరగతి చదువుతున్న ఎస్ అజ్మల్ బాష పది పరీక్ష ఫలితాల్లో 600కు 583 మార్కులు సాధించి కల్లూరు మండలంలోనే ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచాడు. తండ్రి గౌండగా పనిచేస్తు తల్లి అయాగా పనిచేస్తుంది అయినప్పటికి అజ్మల్ బాష తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో శ్రద్ధగా చదువుకొని మండలంలో అత్యధిక మార్కులు సాధించినందుకు 29వ డివిజన్ టిడిపి ఇంచార్జ్ ఎస్‌కె శ్రీనివాసరావు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ టి శ్రీనివాసులు విద్యార్థినిని అభినందించారు. పాఠశాలలో మంచి మార్కులు సాధించేందుకు కృషిచేసినటువంటి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాతను, ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల యాజమాన్య కమిటీ మరియు టిడిపి ఇంచార్జ్ ప్రత్యేకంగా అభినందించారు.

## డిఎస్సీ అభ్యర్థులకు వయో పరిమితి పెంచాలి

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్తః**

డిఎస్సీ అభ్యర్థులకు వయో పరిమితిని 47 సంవత్సరాలకు పెంచాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్యకు వినతిపత్రంఅందజేశారు. ఈసందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్నలు డిఎస్సీ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం 44 సంవత్సరాలు వయో పరితిమి నిర్ణయించింది. అయితే 7 సంవత్సరాల నుండి డిఎస్సీ నోటిఫికేషన్ లేనందు వల్ల చాల మంది డిఎస్సీ అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు అర్హత కోల్పోతున్నారని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డిఎస్సీ అభ్యర్థులకు 47 సంవత్సరాల వరకు వయో పరిమితి పెంచి చాల మంది అభ్యర్థులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడంతోపాటు నోటీఫికేషన్‌లో అనేక లోపాలున్నాయని వాటిని సరిచేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. డిఎస్సీ పరీక్ష రాయలంటే ఎస్జీటి వారికి ఇంటర్‌లో, స్కూల్ అసిస్టెంట్‌లో డిగ్రీ 45 శాతం మార్కులు వచ్చి ఉండాలనే నిబంధన తొలగించాలని దాంతో పాటు డిఎస్సీ పరీక్షకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 90 రోజుల గడువు ఇవ్వాలని, డిఎస్సీ పరీక్షను ఆన్‌లైన్‌లో నెలరోజుల వరకు నిర్వహించడం వల్ల డిఎస్సీపరీక్ష కోసం సిద్ధమవుతున్నవారికి నష్టం జరిగే ప్రమాదం ఉందని డిఎస్సీ పరీక్షను జిల్లా యూనిట్‌గా జిల్లా మొత్తం ఒకేరోజు ఒకే పేపర్‌జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు శివ, శ్రీకాంత్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిని నిరసిస్తు మౌన దీక్ష

**- చింతా సరేష్‌బాబు నేతృత్వంలో జనసేన నివాళి**




**కర్నూలు విద్య, ఏప్రిల్ 24, ప్రభాతవార్తః** జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన అమానుష ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తు ఈదృశ్చర్యలో అమాయకులైన పర్యాటకులకు సంతాపం తెలిపేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అదేశానుసారం జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ చింతా సురేష్‌బాబు ఆధ్వర్యంలో గురువారం గౌరిగోపాల్ హాస్పిటల్ సమీపాన ధర్నా చౌక్ నందు నల్లబ్యాడ్జీలతో మౌనదీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా చింతా సురేష్‌బాబు మాట్లాడుతూ మృతుల ఆత్మలకు శాంతికలగాలని ప్రార్థిస్తు ఉగ్రవాదంపై నిరసనగా మౌనంగా నివాళ్లు అర్పిస్తున్నామన్నారు. దేశంలో అశాంతిని సృష్టించాలనే ఉద్దేశ్యంతో అమాయక పర్యాటకులపై జరిగిన ఈదాడి మానవత్వంపై జరిగిన దాడిగా భావించాలని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈదేశాన్ని తలవంచే శక్తులకు సహించబోమన్నారు. కార్యక్రమంలో వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ళ మంజునాథ్, జనసేన నాయకులు పవన్ కుమార్, సంధ్య విక్రమ్ కుమార్, కటిక మహమ్మద్ షబ్బీర్, యాసపోగు బజారి, పి సుధాకర్, నవీన్‌రెడ్డి, బోయ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలి : పిడిఎస్‌యు



**కర్నూలు విద్య, ఏప్రిల్ 24, ప్రభాతవార్తః** కర్నూలు జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలని పిడిఎస్‌యు ఆధ్వర్యంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు రమణకుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తుగా అడ్మిషన్లను చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా విద్యాశాఖాధికారులు ప్రకటనలు చేసి ఆ ప్రకటనలు ఏమాత్రం పట్టించుకోకుండా అడ్మిషన్లు చేస్తు నగరంలో వివిధ సంస్థలకు సంబంధించిన ప్రచార ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారన్నారు. నారాయణ, చైతన్య, ఎడిపై మోంటెస్సోరీ, ఢిల్లీ పబ్లిక్, శ్రీ లక్ష్మి రవీంద్ర స్కూల్స్‌కార్పొరేట్ మరియు ఇంటరేషనల్ విద్యాసంస్థలు ఇప్పటికే అడ్మిషన్లు పూర్తిచేశారన్నారు. డిఈఓ, ఆర్‌ఐఓ తక్షణమే కార్పొరేట్ విద్యాసంస్థలను సందర్శించి ఏవైతే అడ్మిషన్లు చేయిస్తున్నారో వాటిపై చర్యలు తీసుకొని సీజ్ చేయాలన్నారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు నగర అధ్యక్షుడు దామోదర్, హుస్సేన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థల సమస్యలపై డిఇఓకు వినతి

**నంద్యాల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త ప్రతినిధి**



ప్రైవేటు విద్యాసంస్థల ఆర్‌టిఇ(12)1సి ఆన్‌లైన్ పోర్టల్ రిజిస్ట్రేషన్ సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్‌స్కూల్స్ అసోసియేషన్ నంద్యాల జిల్లా డిఇఓ జనార్దనరెడ్డిని కోరుతూ గురువారం వినతిపత్రం అందించారు. అలాగే పదవతరగతి ఫలితాల్లో ఉత్తీర్ణతలో నంద్యాల జిల్లా 17వ స్థానంలో నిలిచిన సందర్భంగా డిఇఓను ఎపిఇపిఎస్ఎ సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి డిఇఓ జనార్దనరెడ్డిని సన్మానించారు. 2025 సంవత్సర పది ఫలితాలను ఎపి విద్యాశాఖమంత్రి నారాలోకేష్ బుధవారం విడుదల చేయగా గతంలో కంటె నంద్యాల జిల్లాలో ఈ ఏడాది అధికశాతం ఉత్తీర్ణత సాధించారని సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో ప్రైవేటువిద్యాసంస్థల సమస్యలైన ఆన్‌లైన్ ఓటర్ రిగార్డింగ్12(1)సి ఆర్‌టిఇ అడ్మిషన్ల స్కూల్ రిజిస్ట్రేషన్ ఆన్ ఆన్‌లైన్ పోర్టల్‌కు సంబంధించి ఖచ్చితమైన ఫీజుల వివరణ వంటి విషయాల సవరణపై సమయం ఇవ్వాలని కోరుతూ డిఇఓకి విజ్ఞప్తి చేసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజెఫ్.లయన్ ఎంజి.వి.రవీంద్రనాథ్(జిల్లా ప్రెసిడెంట్ ఎపిపిఎస్ఎ), దండెదస్తగిరి(రీజినల్ ప్రెసిడెంట్ ఎపిపిఎస్ఎ), బాలచంద్రుడు(టౌన్‌ప్రెసిడెంట్ ఎపిపిఎస్ఎ) పడకండ్ల సుబ్రమణ్యం, రసూల్ ఆజాద్, సి.ఆరీఫ్‌హుసేన్, కిరణ్, ఆనంద్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న హాలహర్వి ఎంపీడీఓ

**- ఎంపీడీఓకు అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన పంచాయతీ కార్యదర్శులు**




**హాలహర్వి, ఏప్రిల్24, ప్రభాతార్త;** పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం హాలహర్వి ఎంపీడీఓ వరలక్ష్మి ఉత్తమ ఎంపీడీఓగా కర్నూలులో జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ఎంపీడీఓ వరలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సకాలంలో అందేలా కృషి చేస్తానని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం మంజూరైన నిధులతో గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. తన సేవలను గుర్తించి ఉత్తమ అఆర్డు రావడంతో జిల్లా కలెక్టర్‌కు, జిల్లా పరిషత్ సీఈఓకు కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు రావడంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఎంపీడీఓ వరలక్ష్మికి ఉత్తమ అవార్డు రావడంతో హాలహర్వి పంచాయతీ కార్యదర్శులు నిరంజన్‌కుమార్, రామాంజనేయులు, మంజునాథ్, ఈరన్న, ఓంప్రకాష్, కార్యాలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## పది పరీక్షల్లో మెరిసిన గిరిజన బాలుడు



**మంత్రాలయం,ఏప్రిల్ 24,ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షల్లో మండలంలోని ఓ గిరిజన బాలుడు ఉత్తమ మార్కులు సాధించి మెరిశాడు.వివరాల మేరకు మండల పరిధిలోని పరమాన్‌దొడ్డి గ్రామానికి చెందిన సుగాలి రమేష్ నాయక్,దీపికాబాయిల కుమారుడు సుగాలి గోరం తరుణ్‌తేజ్ నాయక్ అనే విద్యార్థి పదవ తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 578 మార్కులు సాధించాడు.ఉత్తమ మార్కులు సాధించి డివిజన్ స్థాయిలో ఉత్తీర్ణత సాధించాడు.తద్వారా తల్లిదండ్రులకు,తాను చదివిన పాఠశాలకు మంచిపేరు తీసుకువచ్చారు.

## ఘనంగా పంచాయితీరాజ్ దినోత్సవ వేడుకలు



**పాములపాడు, (రూరల్), ఏప్రిల్ 24, ప్రభాతవార్తః** పాములపాడు ఎంపిడిఓ కార్యాలయం నందు పంచాయితీరాజ్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ సరోజి వర్గీనియా,ఎంపిడిఓ చంద్రశేఖర్ హాజరయి డా.బిఆర్ అంబేద్కర్, మహాత్మగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వారు మాట్లాడుతూ పంచాయితీరాజ్ వ్యవస్థ ఏర్పడిన తరువాత గ్రామాల అభివృద్ధికి బాటలు పడ్డాయన్నారు. గ్రామ పంచాయితీలు తమ తీర్మాణాలు అనుసరించి గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం కలిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఏవో గాయిత్రీ, ఎంపిటిసి బషీర్ అహమ్మద్, పంచాయితీ కార్యదర్శి కృష్ణప్రియ, సీనియర్ అసిస్టెంట్ సుబ్బయ్య, నాయకులు ఉపేంద్ర. కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫాం పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సు



**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 24, ప్రభాతవార్తః** పథాంజలి ఫుడ్స్ లిమిటెడ్, ఉద్యానశాఖ నంద్యాల జిల్లా వారి ఆధ్వర్యంలో ఆయిల్ ఫాం పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సు పాములపాడు మండల కేంద్రంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆత్మకూరు ఉద్యానశాఖ అధికారిని కె చందన, పంథాంజలి ఫుడ్స్ లిమిటెడ్ జిల్లా మేనేజర్ మహాదేవయ్య, మండల వ్యవసాయ అధికారి ఫణీశ్వర్‌రెడ్డిలు హాజరయి రైతులకు అవగాహన కల్పించారు. నేషనల్ మిషన్ అన్ ఎడిబుల్ ఆయిల్స్-ఆయిల్‌ఫాం (ఎంఎన్ఈఓ-ఓపి)పథకం కింద రైతులు ఆయిల్ ఫాం పంటను సాగుచేసుకుంటే ప్రభుత్వం నుంచి ఇచ్చే రాయితీపై రైతులకు అవగాహన కల్పించారు. ఒక ఎకరాకు 57 మొక్కల చొప్పున త్రిభుజకార పద్ధతిలో నాటుకునేందుకు ఒక సంవత్సరం వయస్సు గల మొక్కలు అందించడం జరుగుతుందన్నారు. మొక్కలను పూర్తిగా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. మొక్కలు నాటుకున్న రైతులకు నాలుగు సంవత్సరాల వరకు ఎరువుల ఖర్చుల నిమిత్తం ఒక హెక్టారుకు రూ.10,500లు నాలుగు సంవత్సరాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. నాల్గొవ సంవత్సరం నుండి 25 సంవత్సరాల వరకు ఎకరాకు లక్ష నుండి 1.50 లక్షల వరకు రైతులు ఆదాయాని పొందవచ్చని తెలిపారు. 30 సంవత్సరాల వరకు ఈ పంట ఉంటుందన్నారు. ఈపంట సాగుచేసేందుకు తప్పనిసరిగా నీటి వసతి ఉండాలన్నారు. సాగుచేసిన రైతులకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి ధరల ప్రకారం కంపెనీ కలెక్షన్ సెంటర్‌ల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తిగల రైతులు రైతుసేవా కేంద్రంలో ఉద్యానశాఖ అధికారులను సం ప్రదించాలని తెలిపారు.

## ఎస్.బోయినపల్లిలో వైకాపా నుంచి తెదేపాలో చేరిక

**- దాదాపు10 కుటుంబాల వైకాపా కార్యకర్తలు తెదేపాలో చేరిక...**

**వెల్దుర్తి,ఏప్రిల్24,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎస్.బోయినపల్లి గ్రామంలో గ్రామపెద్దలు,తెదేపా సీనియర్ నాయకులు నర్సింగ్ కాంతారెడ్డి ఆధ్వర్యంలో వైకాపాకు చెందిన 10 కుటుంబాలు తెదేపాలోకి చేరారు.కాంతారెడ్డి స్వగృహం ఆవరణలో గురువారం కాంతారెడ్డి పార్టీలో చేరేందుకు వచ్చిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా తెదేపాలో చేరిన వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు పరిపాలన,కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలపై ఆకర్షితులైన పార్టీలో చేరుతున్నామన్నారు.గ్రామ అభివృద్ధికి నర్సింగ్ కాంతారెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.ఆయన అడుగుజాడలో నే నడుచుకుంటామని వారు తెలిపారు.అదేవిధంగా కాంతారెడ్డి చేతుల మీదుగా టిడిపి సభ్యత్వం కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా చేరిన కార్యకర్తలు మంటి సామన్న,కక్కి ఎర్రగడుఇ చిన్న అయ్యన్న,తెదేపా కార్యకర్తలు,బూత్ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



# పటిష్ట ఓటర్ల జాబితాను రూపొందిస్తాం : జాయింటుకలెక్టరు

**నంద్యాల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త ప్రతినిధి**



ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు నిర్వహణను మరింత పటిష్టం చేస్తామని జాయింటుకలెక్టరు విష్ణుచరణ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియాకాన ఫ్రరెన్స్ హాలులో పటిష్టమైన ఎన్నికల జాబితా నిర్వహణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జాయింటు కలెక్టరు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రామునాయక్, బిఎస్‌పి కొట్టంశ్రీనివాసులు, సిపిఎం కె.శ్రీనివాసులు, కాంగ్రెస్‌పార్టీ రియాజ్‌బాష, వైకాపా సాయిరాంరెడ్డి, జనసేన రవికుమార్, ఎన్నికల సూపరిండెంట్ జయప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింటుకలెక్టరు మాట్లాడుతూ భారత ఎన్నికలసంఘం సూచించిన ఆదేశాలమేరకు పటిష్టమైన ఓటర్ల జాబితా రూపొందించి ఎన్నికల నిర్వహణను పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గత సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులు సూచించిన అంశాలను పరిగణలోనికి తీసుకుని నిబంధనలమేరకు ఎన్నికల సంఘానికి నివేదించామన్నారు. రాజకీయపార్టీలు బూతు ఏజెంట్లను తప్పనిసరిగా నియమించుకోవాలని జాయింటు కలెక్టరు పార్టీల ప్రతినిధులకు సూచించారు. సిపిఎం పార్టీ తరపున నరసింహులు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులతో పాటు డెత్ ఓటర్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని జాయింటుకలెక్టర్‌ను కోరారు. జనసేన పార్టీ ప్రతినిధి రవికుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓటరుస్లిప్పులలో పేర్లతో పాటు ఫోటో కూడ ఉంటే సులువుగా ఓటర్లను గుర్తించ వచ్చునని, ఇందుకుతగిన చర్యలు తీసుకోవాలని జాయింటుకలెక్టరును కోరారు.

# ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించిన చల్లా విఘ్నేశ్వరరెడ్డి



**అవుకు, ఏప్రిల్24, ప్రభాతవార్త:**
గత మార్చి నెలలో నిర్వహించిన ఇంటర్ మరియు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అవుకు పట్టణానికి చెందిన మూడు జూనియర్ కాలేజిలు, ఆరు హైస్కూల్స్ విదా ర్యర్థిని, విద్యార్థులను చల్లా విఘ్నేశ్వరరెడ్డి అవుకులోని చల్లా కార్యాలయం నందు గురువారం మెడల్స్‌తో సత్కరించారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచేలా విద్యార్థులను తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయులను శాలువలతో సన్మానించి మరియు ఉపాధా ్యయులను, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులను చల్లా విఘ్నేశ్వరరెడ్డి అభినందించడం జరిగింది. బనగానపల్లె నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోన్నింటిలోకి ప్రథమ స్థానం పొందిన అవుకు పట్టణానికి చెందిన మోడల్ కాలేజి ప్రధానోపాధ్యాయులకు మరియు అవుకు మండలంలో పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచిన మదర్ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులకు ఎవర్ రోలింగ్ షీల్డ్స్‌ను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా చల్లా విఘ్నేశ్వరరెడ్డి మాట్లాడుతూ ముందుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వం కూడా చాలా అవసరమని తెలిపారు. ఎటువంటి అటుపోట్లు ఎదురైనా మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరాలని ఆకాంక్షించారు. ఆ లక్ష్యాన్ని చేరే క్రమంలో అన్ని విధాలుగా మీకు ఎల్లప్పుడు తోడుగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

## ఉత్తమసేవా అవార్డులు అందుకున్న వెల్దుర్తి ఎంపిడిఓ సుహాసినమ్మ

**–జిల్లాకలెక్టర్ చేతులమీదుగా అవార్డులు అందుకున్న వెల్దుర్తి ఎంపిడిఓ సుహాసినమ్మ,ఇఓఆర్డీ రవికిశోర్**



**వెల్దుర్తి,ఏప్రిల్24,ప్రభాతవార్త**
జాతీయ పంచాయతీరాజ్ దినత్సోవం సందర్భంగా గురవారం కర్నూలు జిల్లాపరిషత్ కార్యాలయంలో జిల్లాపరిషత్ డిప్యూటీ సిఇఓ సుబ్బారెడ్డి అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.జాతీయపంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్క రించుకొని ఉత్తమసేవా అవార్డులకు వెల్దుర్తి ఎంపిడిఓ సుహాసినమ్మ, ఇఓఆర్డీ రవికిశోర్‌లు ఎంపికయ్యారు.వీరికి జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష చేతుల మీదుగా అవార్డులు, ప్రశంసా పత్రాలు అందించారు.అవార్డులు అందుకున్న ఎంపిడిఓ,ఈఓఆర్డీలకు ఎంపిపి దేశాయి లక్ష్మీదేవమ్మ,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, ప్రజా ప్రతి నిధులు,పంచాయతీరాజ్ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ డిప్యూటీ సిఇఓ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చల్లా రాజశేఖర్‌రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**అవుకు, ఏప్రిల్24, ప్రభాతవార్త:**
నంద్యాల పట్టణంలోని ఉదయానంద ఆసుపత్రి నందు అవుకు మండల పరిషత్ అధ్యక్షులు చల్లా రాజశేఖర్‌రెడ్డికి శస్త్ర చికిత్స జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గురువారం ఆసుపత్రికి వెళ్లి రాజశేఖర్‌రెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే అవుకు పట్టణ ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి, వైసీపీ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డిలు పరామర్శించారు.

## నెట్టికంటి ఆంజనేయస్వామికి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి పూజలు



**వెల్దుర్తి,ఏప్రిల్24,ప్రభాతవార్త**
గుంతకల్ పట్టణ సమీపంలోని కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామిని గురువారం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి దర్శించుకున్నారు.ఆంజనేయస్వామికి ఆమె ప్రత్యేక పూజలు చేశారు.పత్తికొండ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో జీవనం సాగించాలని ఆ ఆంజనేయస్వామిని వేడుకున్నామన్నారు. ఆలయ అర్చకులు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవికి ఆలయ అర్చకులు శాలువతో సన్మానించి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.ఆమె వెంట మద్దికెర,పత్తికొండ మండల వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక మేనేజర్‌కు అదనపు బాధ్యతలు

**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**



నగరపాలక సంస్థ మేనేజర్ ఎస్ చిన్నరాముడుకి కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అదనపు బాధ్యతలు కేటాయించారు. ప్రజా సంబంధాల అధికారి కె ఎల్ ఎన్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం పొదిలి కమిషనర్‌గా బదిలీ అయిన నేపధ్యంలో ఆయన నిర్వర్తించే బాధ్యతలు కమిషనర్ మేనేజర్ చిన్నరాముడికి అప్పగిస్తు ఉత్తర్వులు జారీచేశారు.

# ఉగ్రవాదుల దాడిపై హిందూ ధార్మికసంఘాల నిరసన

**– వెల్దుర్తిలో ర్యాలీ,క్రొవ్వొత్తులు వెలిగించి నివాళులు..**
**వెల్దుర్తి,ఏప్రిల్24,ప్రభాతవార్త**




కాశ్మీర్‌లోని పహల్గాంలో హిందువులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ హిందుపరిరక్షణ వేదిక వెల్దుర్తి ఆధ్వర్యంలో అన్ని హిందూధార్మిక కుల సంఘాలు, వ్యాపారసంఘాలు,కులసంఘాలు,బిజెపి నాయకులతో కలిసి గురువారం సాయంత్రం నిరసన కార్యక్రమం చేపట్టారు.వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ ఎదుట ప్రారంభమైన ర్యాలీ పాతబస్టాండ్ వరకు భారత్ మాతాకు జై,జై శ్రీరాం అంటూ నినాదాలు చేస్తూ కొనసాగింది. పాతబస్టాండ్‌లో తెలుగుతల్లి విగ్రహం ఎదుట వారు క్రొవ్వొత్తులు వెలిగించి ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి నివాళులు అర్పించారు.వారి ఆత్మకు శాంతి కలగాలని వారు కోరుకున్నారు.ఈ సందర్భంగా హిందూ పరిరక్షణ వేదిక నాయకులు లక్ష్మీరెడ్డి, రామాంజనేయులు మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్యదేశమని భిన్న జాతులు,భిన్న సంస్కృతుల వారు జీవనం సాగిస్తూ పరమత సహనం పాటిస్తూ అందరు కలిసి మెలిసి ఉంటున్నారన్నారు.ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భారత ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలన్నారు.బిజెపి మండల అధ్యక్షురాలు యు.శాంతి మాట్లాడుతూ పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాదులు ఇలా టూరిస్టులపై కాల్పులు జరిపి చంపడం దారుణమన్నారు.ఇందుకు బాధ్యులైన ఉగ్రవాదులను ఏరివేయాలన్నారు.వారిని ఉరితీయాలని డిమాండ్ చేశారు.మతోన్మాదశక్తులను అణచివేయాలన్నారు.ఈ కార్యక్రమంలో హిందూప రిరక్షణ వేదిక నాయకులు లక్ష్మీరెడ్డి, రామాంజ నేయులు,బిజెపి మండల అధ్యక్షురాలు శాంతి, మహిళలు,వ్యాపారసంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కుల రాజకీయాలు.. మానుకో..!

**- దేవేంద్రపై నిప్పులు చెరిగిన వైకాపా జిల్లా మహిళా అధ్యక్షురాలు కురువశశికళ**



**ఆలూరు రూరల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**
రాజకీయాల్లోకి కులం తీసుకురావద్దని దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలని కరువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్పకు వైకాపా జిల్లా మహిళా అధ్యక్షురాలు కురువశశికళకృష్ణమోహన్ సవాల్ విసిరారు. గురువారం ఆలూరు ఆర్ అండ్‌బి అతిథిగృహంలో ఆమె మాట్లాడుతూ అరికెర గ్రామానికి చెందిన ఫీల్డ్‌అసిస్టెంట్ కురువబండారి ఈరన్న హత్యఅనంతరం ఎంఎల్‌ఏ విరూపాక్షి స్పందించి గ్రామానికి చేరుకుని కుటుంబసభ్యులకు అండగా ఉన్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రూ.5లక్షల చెకు ని అందించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ అంశంపై కురువ కార్పొరేషన్ చైర్మన్ తనపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదన్నారు. తానుబాధిత కుటుంబానికి కుట్టుమిషన్‌తో పాటు రూ.10వేలు ఆర్థికసాయం అందించానన్నారు. కుటుంబానికి ఒక్కరూపాయి సాయం చేశావా అని ప్రశ్నించారు. తాను ఆలూరులో సింహగర్జన పెట్టినందుకే నీకు కురువ కార్పొరేషన్ పదవి వచ్చిందన్నారు. ఆసభకు నీవు ఎంత ఖర్చు పెట్టావో చెప్పాలని డిమాండు చేశారు. మా ఇంటికి వచ్చి మీ పార్టీ అధినేతపై చేసిన వ్యాఖ్యల భాగోతం బయపడితే నీ పదవి ఉంటుందా అని అన్నారు. రాజకీయంగా ఎదుర్కోవాలేతప్ప కులాన్ని ఇందులోకి తీసుకురావడం సరికాదన్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని ఎంపి బస్తిపాటినాగరాజు, నీవు హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. ఆలూరు మండలం మొలగపల్లికి చెందిన తాను బళ్లారిలో వ్యాపారరీత్యా వెళ్లి రాజకీయాల్లో డిప్యూటీ మేయరు వరకు ఎదిగానన్నారు. అయితే నా భర్త కూడ హోలగుంద మండలనకు చెందిన వ్యక్తి అయినప్పుడు తాను కర్ణాటక వ్యక్తిని ఎలా అవుతానన్నారు. కురువలపై అంత ప్రేమ ఉన్న గుడిసె శివన్న కురువసంఘానికి చేసింది ఏమిలేదన్నారు. చౌకబారు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. తాను పార్టీ అధినేత జగన్ సహకారంతో ఎపి రాజకీయాల్లో కొనసాగుతామని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాయకులు కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి మూగజీవి బలి



**ఆలూరు రూరల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**
ఆలూరు పట్టణం పాతబస్టాండులో ఒక ఆవు మృతిచెందింది. దీనికి పంచాయతీ అధికారి కారణమని కొందరు ఆరోపిస్తున్నారు. అయితే గురువారం గాలివానకు బస్టాండులో ఉన్న విద్యుత్ స్థంభానికి విద్యుత్ సరఫరా కావడంతో ఒక ఆవు మృతిచెందింది. ఆవుతోనే పెద్దప్రమాదం తప్పిందని చెప్పవచ్చు. అలాగే ఇక్కడ స్కూలు, కళాశాలతో పాటు వందలాది మంది ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. స్కూళ్లకు సెలవులు కావడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు చెబుతున్నారు. అయితే ఇక్కడ నిర్లక్ష్యం పంచాయతీ అధికారిదా, విద్యుత్ సిబ్బందిదా అన్నది తేలాల్సి ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ స్థంభాన్ని తొలగించి మూగజీవాలను పంచాయతీ అధికారులు యజమానులకు అప్పగించడమో, గోశాలకు తరలించడమో చేయాలని ప్రజలు సూచిస్తున్నారు.

## ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న ప్రైవేటుబస్సులు

**ఆలూరు రూరల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**
ఆదోని నుంచి బళ్లారి వరకు కీమెస్ ప్రైవేటు బస్సులు పర్మిట్‌లేకుండ తిరుగుతున్నాయి. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు నిత్యం వాటిని తనిఖీ చేయడం లేదు. వాటికి సంబంధించిన పత్రాలు ఉన్నాయో లేదో తెలుసుకునేందుకు తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. మొత్తం 6బస్సులు ఆదోని టు బళ్లారి వయా ఆలూరు మీదుగా నిత్యం అందుబాటులో ఉంటున్నాయి. అయితే వీటిలో రెండుకు మాత్రమే రూట్‌పర్మిట్, రికార్డులు సక్రమంగా ఉన్నాయని, మిగతా నాలుగు బస్సులకు రూట్ పర్మిట్ లేకపోవడం ఆశ్యరాన్ని కలిగిస్తుంది. ఈ ప్రైవేటు బస్సులపై అధికారులు స్పందించిన దాఖలాలు లేవనే విమర్శలు వినిపిస్తున్నాయి. కండిషన్, ఫిట్‌నెస్‌ను గాలికి వదిలేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా బస్సులు తిరుగుతున్నాయని, ఇతర బస్సుల కంటె చార్జీలు అధికవసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు దృష్టి పెట్టి ప్రైవేటు బస్సులను తనిఖీ చేయలని ప్రజలు కోరుతున్నారు.




# రేషన్ డీలర్లు ఈకెవైసి తప్పనిసరిగా చేయించాలి..!

**- ఈకెవైసితో పాటు ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలి : తహాశీల్దార్ గీతాప్రియదర్శిని**



**పెద్దకడుబూరు,ఏప్రిల్ 24, ప్రభాతవార్త**
మండలంలో ఆయా గ్రామాల్లో ఉన్న రేషన్‌కార్డుదారులకు రేషన్ డీలర్లు ఈకెవైసి తప్పనిసరిగా చేయించాలని ఈకెవైసితో పాటు ఆధార్ అప్‌డేట్ చేయించుకోలేని వారు ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాలని లేకపోతే రేషన్ అందదని తహశీల్దార్ గీతా ప్రియదర్శిని అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు రేషన్ డీలర్లతో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్‌కార్డు దారులకు ప్రతిఒక్కరు ఈకెవైసి చేయించేలా ఆయా షాపుల రేషన్ డీలర్లు చూసుకోవాలని,ఈకెవైసి జాబితా తీసుకుని కార్డుదారులను పిలిపించి ఈకెవైసి చేయించాలన్నారు. లేకపోతే వారికి సంబంధించిన రేషన్ రాదన్నారు. ఈకెవైసితో పాటు ఆధార్ అప్‌డేట్ చేయలేని వారిని గుర్తించి ఆధార్ అప్‌డేట్ చేయించాలన్నారు.గత నెలలో రేషన్ షాపులకు బియ్యం కోత విధించడం వల్ల రేషన్‌డీలర్లు బియ్యం పంపిణీలో ఇబ్బంది పడ్డారన్న విషయం తన దృష్టికి వచ్చిందని వచ్చే నెలలో రేషన్ డీలర్లకు పూర్తిస్థాయిలో కోటా వచ్చేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రేషన్ డీలర్లకు ఏమైన సమస్యలుంటే ఆర్ఐ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జర్మియా,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు,ఆయా గ్రామాల రేషన్ డీలర్లు తదితరులున్నారు.

## పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన సుంకరినంధితశ్రీ

**– విద్యార్థిని అభినందించిన రాష్ట్రమంత్రి ఎన్ఎండి.ఫరూక్**



**నంద్యాల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త ప్రతినిధి**
రాష్ట్ర నా ్యయ, మైనార్టీసంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ వ్యక్తిగత కార్యదర్శి, నంద్యాలకు చెందిన అనిల్‌సాగర్ కుమార్తె నంధితశ్రీ పదవతరగతి ఫలితాల్లో 590మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర ్భంగా మంత్రి ఫరూర్ నంధితశ్రీని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి కార్యాలయంలో రోజు వారీ బాధ్యతలతో బిజిగా ఉండటంతో పాటు కుటుంబాన్ని సమర్థవంతంగా నడిపిస్తున్న అనిల్‌సాగర్‌ను మంత్రి ప్రశంసించారు. నంధితశ్రీ ఉన్నతచదువుల్లో రాణించి నంద్యాలకు, అనిల్‌సాగర్‌కు మంచి పేరుతేవాలని ఆకాంక్షించారు.

## రాష్ట్రస్థాయి స్పెషల్ ఒలంపిక్స్ భారత్ పోటీల్లో

**: నందికొట్కూరు విద్యార్థికి స్వర్ణ పతకం**

**నందికొట్కూరుటౌన్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :**



పట్టణంలోని బైరెడ్డినగర్‌లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువు తున్న భానుప్రసాద్ రాష్ట్రస్థాయి స్పెషల్ ఒలంపిక్స్ భారత్ పరుగు పందెంలో పాల్గొని స్వర్ణ పతకం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాఉరాలు సాలమ్మ, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్‌లు గురువారం తెలిపారు. సమగ్ర శిక్ష, ఏపి, అమరావతి అధ్వర్యంలో ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లి హీల్ స్కూల్‌లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు రాష్ట్రస్థాయి స్పెషల్ ఒలంపిక్స్ భారత్ క్రీడల్లో నంద్యాల జిల్లా తరుపున 50మీటర్ల పరుగుపందెంలో పాల్గొని భానుప్రసాద్ స్వర్ణ పతకం సాధించాడన్నారు. మట్టిలో మాణిక్యం వలే భానుప్రసాద్ గ్రామీణ స్థాయిలో ఉండి ఉత్తమ ప్రతిభ కనబరచడం పట్ల పలువురు అభినందించారు.

## సబ్‌జైల్‌ను తనిఖీ చేసిన జిల్లా జడ్జి



**పత్తికొండ,ఏప్రిల్ 24,ప్రభాతవార్త:**
పట్టణంలోని సబ్‌జైల్‌ను గురువారం జిల్లా న్యాయసేవా సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వేంకటశేషాద్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన ఖైదీలతో మాట్లాడుతు ఏమైన సమస్యలు ఉంటే తెలపాలని, ఎవరికైన న్యాయవాదిని పెట్టుకోలేని పక్షంలో ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం రికార్డులను, ఖైదీలకు ఇచ్చే ఆహారం మెను ప్రకారం ఇస్తున్నారా లేదా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైల్ ఇన్‌చార్జ్ పర్యవేక్షణాధికారి దామోదర ఆచారి, పారలీగల్ అడ్వకెట్ సూరజ్‌ఆలీ, వెంకటయ్య, సిరాజ్‌బాష, సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం

**– కల్లూరు ఎంపీడిఓకు అవార్డు ప్రధానం**
**కల్లూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
జాతీయ పంచాయితీరాజ్ దినోత ్సవం సందర్భంగా కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా చేతుల మీదుగా తాను చేసిన సేవలను గుర్తించి అవార్డు ప్రధానం చేశారని కల్లూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి నాగశేషాచల రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు జిల్లా కలెక్టరు చేతులమీదుగా తీసుకోవడం మా కార్యాలయ సిబ్బంది సమిష్టి కృషి వలన ఈ అవార్డు అందుకున్నానని సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు తమ కార్యాలయంలో ఎంపీడిఓ జి నాగశేషాచలరెడ్డి ఆధ్వర్యంలో దేశ నాయకుల ఫోటోలకు పూలమాలలు వేసి వారు చేసిన సేవల కారణంగానే ఈరోజు జాతీయ పంచాయితీరాజ్ దినోత ్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, ఎంపీటిసిలు మరియు మండల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

